దందోలు భక్తవత్సలరెడ్డికి బొల్లినేని పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం మాజీ జడ్పీటీసీ, ఏపీసీడ్స్ మాజీ డైరెక్టరు దందోలు భక్తవత్సలరెడ్డిని ఆయన స్వగ్రామమైన తొండమనాడులో ఆదివారం ప్రముఖ సంఘ సేవకులు, రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు పరామర్శించారు. దందోలు భక్తవత్సలరెడ్డికి వయసు పైబడటంతో పాటు కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో బొల్లినేని జగన్నాథంనాయుడు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. భక్తవత్సలరెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తనకు మద్దతు తెలపాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని జగన్నాథంనాయుడు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం పాపనపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య యాదవ్, సురావారిపల్లి ప్రసాద్ రావు, ఉడవలపాడు సుబ్రమణ్య యాదవ్, శివయ్య యాదవ్, పాతగుంట సుబ్రమణ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు హెల్పింగ్ హ్యాండ్ చేయూత

133వ నెల కార్యక్రమంలో నిత్యావసర సరుకులు పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నిరుపేదలైన దివ్యాంగులకు హెల్పింగ్ హ్యాండ్ చేయూతనంది స్తోంది. ఆదివారం హెల్పింగ్ హాండ్స్ 133 వ నెల కార్యక్రమం పెద్ద మసీదు వీధిలోని హెల్పింగ్ హాండ్స్ రెండవ బ్రాంచ్ వద్ద నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష, సభ్యులు చేతుల మీదుగా విచ్చేసిన దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 130 నెలలుగా క్రమం తప్పకుండా కులమతాలకు అతీతంగా పట్టణంలోని నిరుపేదలైన దివ్యాంగులను వారి కుటుంబ సభ్యులుగా మునీర్ భాష భావించి వారికి నెల నెల నిత్యావసర సరుకులు ఇవ్వడం, అదే సంస్థలో మేము సంస్థ సభ్యులుగా ఉండడం చాలా ఆనందకరం అన్నారు. ఈ సంస్థ ఇంకా ఎక్కువ మందికి సహాయం చేయడానికి మునీర్ భాష తో కలిసి ఎల్లప్పుడూ సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష, సభ్యులు గరికపాటి రమేష్ బాబు, కంట ఉదయ్ కుమార్, మల్లేశ్వరి, కొల్లూరు హరి నాయుడు, బాబా ఫరీద్, దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు పవన్, హెల్పింగ్ హాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

జనవరి 27 నుండి 31వ తేదీ వరకు విశాఖలో చతుర్వేదహవనం

- ఏర్పాట్లను పరిశీలించిన జెఈఓ శ్రీమతి సదా భార్గవి

విశాలాంధ్ర-తిరుపతి: టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, శ్రీ వేంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 27 నుండి 31వ తేదీ వరకు విశాఖపట్నంలోని పెందుర్తిలో గల శ్రీశారదా పీఠంలో చతుర్వేద హవనం జరుగనుంది. శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామివారు, ఉత్తర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి ఆశీస్సులతో లోక కల్యాణం కోసం 5 రోజుల పాటు ఈ చతుర్వేద హవనం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో 32 మంది వేద పండితులు, శాస్త్ర పండితులు పాల్గొంటారు. జనవరి 31న పూర్ణాహుతితో చతుర్వేద హవనం ముగుస్తుంది. ఈ హవనంలో పాల్గొనే భక్తులకు సుఖశాంతులు, ధనధాన్యాలు, దీర్ఘాయుష్షు చేకూరుతాయని పండితులు తెలిపారు.

ఏర్పాట్లను పరిశీలించిన జేఈఓ

టీటీడీ జేఈవో సదా భార్గవి ఆదివారం విశాఖ శారదా పీఠంలో శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామివారిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం చతుర్వేద హవనం ఏర్పాట్లను పరిశీలించారు. యజ్ఞ వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, భక్తుల కోసం చేపడుతున్న ఇతర ఇంజనీరింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జెఈఓ వెంట ఇఇ సుధాకర్, ధార్మిక ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డా. ఆకెళ్ల విభీషణశర్మ తదితరులు ఉన్నారు.

ప్రతి విద్యార్థి వివిధ కళల్లో రాణిస్తేనే అభివృద్ధి చెందుతుంది

రిటైర్డ్ ఐపిఎస్ అధికారులు చక్రపాణి, రాజాసికామని

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్నంలోని ఆర్ పి బి ఎస్ జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు ఆల్ ఇండియా న్యూ సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కుంఫు, కరాటి, డాన్స్..మొదలైన మార్షల్ ఆర్ట్స్ ద్వారా విద్యార్థులు వారి శారీరక ధృఢత్వం , మానసిక ఉల్లాసము పొందుట ఎలా అనేదానిపై అవగాహన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు రవికుమార్, రిటైర్డ్ ఎస్పీ (ఐపిఎస్) అధికారులు చక్రపాణి, రాజాసికామని , మద్రాస్ హై కోర్ట్ న్యాయవాది దామోదరం, మరియు కుంపు,యోగ,డాన్స్ మాస్టర్లు... మొదలైన వాళ్ళు పాల్గొన్నారు. అనంతరం ఆవరణలో ముఖ్య అతిథుల తో జిల్లా కొత్త కమిటీ వివరాలు, వారికి పత్రాలు అతిధుల చేతుల మీదుగా అందించారు. ఈ సమస్యలో ఇంకా సభ్యులు ఎవరైనా చేరాలంటే మన నియమించిన కమిటీ నీ సంప్రదించి వారి ద్వారా సభ్యులుగా ఉండొచ్చు వస్తున్న సభ్యులు మానవసేవయే మాధవ సేవగా భావన ఉండేటట్లు ఉండాలని తెలిపారు.

రిటైర్డ్ ఐపిఎస్ అధికారులు చక్రపాణి, రాజాశికామని మాట్లాడుతూ

ఈ సంవత్సరంలో మన జిల్లాలో కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ ఆధ్వర్యంలో 36వ సౌత్ ఇండియా అన్ని రకాల మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2023 నిర్వహించడం జరుగుతుంది. దానికి గాను మన పట్నంలోని మీ స్కూల్ నుంచి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని, అలాగే ప్రతి విద్యార్థి ఏదో ఒక కళలో రాణించాలని అప్పుడే మన శారీరక, మానసిక ధృఢత్వం పొంది చదువుల్లో చదువులో రాణిస్తారని మా అనుభవంతో మీకు తెలియజేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు తల్లిదండ్రులు, గురువు, దైవం అనే నినాదంతో ఉండాలని కోరారు కార్యక్రమం అయిన తర్వాత హజరత్ జిష్లే షాపీర్ దర్గా లో ప్రత్యేక ఫాతిహా చేసి దర్గాలో చాదర్ సమర్పించి పూజలు చేసుకున్నారు అక్కడ దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్ ఈ కార్యక్రమంలో ఎంఈఓ భువనేశ్వరి స్కూల్ హెడ్మాస్టర్ రాజేశ్వరి, వి నాగేశ్వరరావు ఎంఎస్ ఖ్రముద్ భాష ఎస్కే జాకీర్ హకీమ్ ఆర్ సూర్య కుమార్ జూష్లేష షాహి అమీన్ మొహమ్మద్ యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలకై

ఫిబ్రవరి 6 కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలిరండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: జగనన్న కాలనీల ఇంటి నిర్మాణం కై ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 3 వార్డులో గరుడాద్రి నగర్ ప్రగతి నగర్ నారాయణపురం తెల్లగుంట కాలనీలలో సిపిఐ బృందం తిరిగి లబ్ధిదారులను గుర్తించి లబ్ధిదారులకు అప్లికేషన్ ఇచ్చి సంతకాల స్వీకరణ చేపట్టారు అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణం అసంపూర్తిగా ఉందని జగనన్న కాలనీ పేరుతో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలలో ఇంటి నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం అందిస్తున్న 1,80,000 సరిపోదని ఇంటి నిర్మాణం పూర్తిగా చేయడానికి ఐదు లక్షల రూపాయలైనా అవసరం ఉంటుందని అందుకోసం సిపిఐ లబ్ధిదారులకు సాధించేంతవరకు పోరాడాలని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసహనానికి గురై పేదల పెన్షన్లు , సంక్షేమ పథకాలు రద్దుచేస్తామనడం జిల్లా కలెక్టర్ల ద్వారా తిట్టండి అని ప్రోత్సహించడం చూస్తుంటే ప్రభుత్వం భయాందోళనలో ఉన్నట్టుగా అనిపిస్తుందని ఆయన ఎద్దేవ చేశారు. జగన్మోహన్ రెడ్డి చర్యల వల్ల అధికారులు సైతం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , దానికి తోడుగా ప్రతిపక్ష పార్టీలు ధర్నాలు సమావేశాలకు జనాలు తరలి రావడం జీర్ణించుకోలేకపోతున్నాడని విమర్శించారు. ఈ తరుణంలో సిపిఐ పార్టీగా దశల వారీగా వివిధ రకాల పోరాటాలకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన వివరించారు. అందుకోసమే ఈనెల జనవరి నుంచి 30 వరకు అన్ని మండల కార్యాలయాల్లో అర్జీలు ఇవ్వాలని తెలియజేశారు అలాగే ఫిబ్రవరి 6 వ తారీఖున జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేయాలన్నారు. టిడ్కో ఇల్లు , జగనన్న కాలనీ లబ్ధిదారుల సమస్యలు పై విజయవాడలో ఫిబ్రవరి 22న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా విభజనల హామీల కొరకు విద్యార్థి యువజన సంఘాలు నిర్వహిస్తున్న బస్సు యాత్ర పోరాటానికి సిపిఐ సంపూర్ణంగా సహకరించాలని సూచించారు. జనవరి 27వ తారీఖున విశాఖపట్నంలో విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన కోసం జరిగే కార్మిక గర్జనకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని అందుకు అవసరమైన సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తెలిపారు

జర్నలిస్టులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు

జర్నలిస్టులు ఆరోగ్య భద్రతను పాటించాలి

- ఎమ్మెల్యే భూమన,ఎంపీ గురుమూర్తి, మేయర్ శిరీష, డాక్టర్ కృష్ణప్రశాంతి

విశాలాంధ్ర తిరుపతి క్రైమ్ : జర్నలిస్టులు ఆరోగ్యకరమైన వార్తలను అందిస్తూ సమాజ హితాన్ని కోరే వారిగా ఉండాలని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి సూచించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ కమిటీ అభ్యర్థన మేరకు శ్రీ సాయి హర్షిత చారిటబుల్ ట్రస్ట్, హర్షిత హాస్పిటల్ అధినేతలు మధుమేహ వైద్య నిపుణురాలు కృష్ణప్రశాంతి, సీనియర్ కన్సల్టెంట్, లాప్రోస్కోపిక్,జనరల్ సర్జన్ డాక్టర్ హరినాథ రెడ్డి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ముందు ఆకలితో,యుద్ధాలతో,కరువు కాటకాలతో ఎక్కువ సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని,నేడు ఊబకాయంతో రోగాలను కొనితెచ్చుకునే పరిస్థితులను తెచ్చుకున్నామన్నారు. మధుమేహ వ్యాధి ద్వారా లక్షల మరణాలు గతంలో సంభవించాయని దీన్నిబట్టి మధుమేహం అనే వ్యాధి ఎంత ప్రమాదకరమో గుర్తించాలన్నారు.ఆరోగ్యకరంగా ఉండాలంటే మనిషి జీవనశైలిలో మార్పులు అనివార్యం అన్నారు.కరోనా సమయంలో ధైర్యంగా ఉన్న వారే ప్రాణాలు నిలబెట్టుకున్నారని, మూర?త్వానికి పోయి వైద్యుల సలహాలను పెడచెవిన పెడితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.డాక్టర్ కృష్ణ ప్రశాంతి సమాజాభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తని,జర్నలిస్టుల ఆరోగ్య సంక్షేమం కోసం మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ కృష్ణ ప్రశాంతి మాట్లాడుతూ నేడు చాలామంది ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి కూడా ఆధునిక వైద్యంపై అవగాహన లేకుండా ఉన్నారని ఇటీవల కొన్ని కేసులను బట్టి స్పష్టమైందన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం జర్నలిస్టులుగా అందుబాటులో ఉన్న వైద్యంపై ప్రజలకు తెలియజేయాలని,అలానే మూర?తపు దృష్టి నుండి ప్రజలను మేలుకొలపాలని కోరారు.కరోనా సమయంలో నా జీవితంలో ఇప్పటివరకు మాట్లాడని ఫోన్ కాల్స్ ను మాట్లాడానని,వైద్యురాలిగా నా మాట రోగిపై ఎంత ప్రభావితం చేసిందని,వారు మామూలు ఆరోగ్యవంతులుగా అవడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఎంపీ మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రజల జీవన ప్రమాణాల్లో చాలావరకు మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.సమాజ హితం కోసం అహర్నిశలు పాటుపడే జర్నలిస్టులు వారి ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ నేడు ప్రజలు వారి ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ మెగా మెడికల్ క్యాంపులో దాదాపు 180 మంది జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలతో పాటు తినక ముందు తిన్న తర్వాత షుగర్ పరీక్షలు, బిపి,ఈసీజీ,యూరిక్ యాసిడ్,హెచ్ బిఏ 1సి(మూడు నెలల నుంచి రక్తంలో ఉన్న షుగర్ శాతం తెలిపే),పరీక్షలను కూడా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతేగాక ఇన్సులిన్ పెన్స్ ఎలా వాడాలి? వాటి వలన ఉపయోగాలు ఏంటి అనే విషయంపై అవగాహన కల్పించారు.శ్రీ సాయి హర్షిత చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో దాదాపు లక్ష రూపాయలు విలువగల మందులను మెగా మెడికల్ క్యాంపు నిర్వహణకు సమకూర్చారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు భాస్కర్ రెడ్డి,బాలచంద్ర మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యుల ఆరోగ్యం కోసం ప్రతి మూడు నెలలకోసారి మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా వైద్యురాలు కృష్ణ ప్రశాంతికి,హరినాథ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు లావణ్యకుమార్, దినేష్, ద్వారక, మహేష్, సునీల్, పరందామ, సీనియర్ జర్నలిస్టులు, గైనకాలజిస్ట్ సునీత, హర్షిత హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యా...! ఇదేమి రౌడీయిజం...?

గుండేలిగుంట సర్పంచ్ కు బెదిరింపులు- ఇసుక అక్రమ రవాణా చేయొద్దు అన్నందుకే

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలు శృతిమించి పోతున్నాయి. వారిని ప్రశ్నించినా అక్రమాలు అడ్డుకోవడానికి ప్రయత్నించినా భౌతిక దాడులకు తెగబడుతున్నారు. అధికార పార్టీ వారి ఆగడాలు అడ్డుకోవడంలో పోలీసులు పూర్తిగా విఫలమవుతున్నారు. తొట్టంబేడు మండలం గుండేలిగుంటలో ఆదివారం పట్టపగలు జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనం. గుండేలిగుంట సర్పంచ్ పుల్లారెడ్డి, స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం గుండేలిగుంట, పెద్దగుంట, విరూపాక్షపురం, కొత్తకండ్రిగ ప్రాంతాల్లోని స్వర్ణముఖినది నుంచి అధికారపార్టీకి చెందిన ఓ నేత సమీప బంధువులు, అనుచరులు సుమారు మూడేళ్లుగా పెద్ద మొత్తంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ ఇసుక శ్రీకాళహస్తి, తిరుపతి, వెంకటగిరి, చెన్నై, నెల్లూరు తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. స్వర్ణముఖినదిలో ఇసుక తోడేస్తుండటంతో ఈ గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. పంట పొలాలకు సాగునీటి కొరత ఏర్పడుతోంది. ఈ సమస్యను గ్రామస్థులు చాలా మంది సర్పంచ: పుల్లారెడ్డికి విన్నవించారు. గ్రామస్థుల విన్నపం మేరకు గుండేలిగుంట, పెద్దగుంట, విరూపాక్షపురం, కొత్తకండ్రిగ ప్రాంతాల్లో అక్రమ రవాణా ఆపాలని వారు నిర్ణయించుకున్నారు. ఇకపై ఇసుక తరలించకూడదని అక్రమ రవాణా చేసే వారికి చెప్పారు. ఇలా చెప్పడం అధికార పార్టీ నేతలకు ఆగ్రహం తెప్పించింది. వాస్తవానికి పుల్లారెడ్డి కూడా అధికార పార్టీ వారే. అయితే అధికార పార్టీ నేతల తీరు కారణంగా ఈయన సుమారు ఏడాది కాలంగా వైసీపీతో అంటిముట్ట నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఉండటం కూడా వైసీపీ నేతలకు ఆగ్రహం రావడానికి మరో కారణం. ఇదిలా ఉండగా తమ గ్రామాల పరిధిలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాల్సిందేనని ప్రజలు పట్టుబట్ట డంతో సర్పంచ్ పుల్లారెడ్డి వారి పక్షాన నిలబడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న అధికార పార్టీ నేత అనుచరులు ఇద్దరు ఆదివారం పుల్లారెడ్డికి ఫోన్ చేసి శ్రీకాళహస్తిలోని తమ కార్యాలయానికి రావాలని ఆదేశించారు. తన తల్లికి ఆరోగ్యం బాగా లేదని... ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించిన తరువాత వస్తానని పుల్లారెడ్డి వారికి విన్నవించాడు. అయినా వారు అంగీకరించలేదు. శ్రీకాళహస్తికి రావాల్సిందేనని వారు హెచ్చరించారు. అయినా ఇపుడు రాలేనని పుల్లారెడ్డి మళ్లీ వారికి చెప్పారు. ఇలా చెప్పడం వీరికి నేతకు ఆగ్రహం తెప్పించింది. వెంటనే వారు తమ అనుచరులను కొందరిని ఓ వాహనంలో గుండేలిగుంటకు పంపాడు. పుల్లారెడ్డిని లాక్కుని రావాలని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు వారు గుండేలిగుంటకు వెళ్లారు. ఇదే సమయంలో గుండేలిగుంటలోని ఓ ఇంటిలో సర్పంచ్ పుల్లారెడ్డి స్థానికులతో ఇసుక అక్రమ రవాణా గురించి సమావేశమయ్యారు. శ్రీకాళహస్తి నుంచి వెళ్లిన వారు నేరుగా గుండేలిగుంటలో సమావేశం నిర్వహిస్తున్న చోటుకు వెళ్లారు. 'పుల్లారెడ్డి ఎవరు' అంటూ అక్కడ ఉన్న వారిని ప్రశ్నించారు. పుల్లారెడ్డి తానేనంటూ ఓ వ్యక్తి ముందుకు వచ్చాడు. వాహనంలో వెళ్లిన వారు వెంటనే ఆయనపై దాడి చేశారు. ఇష్టప్రకారం చితకబాది అదే వాహనంలో బలవంతంగా ఎక్కించుకుని శ్రీకాళహస్తికి తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఆ వాహనం కొంతమందిని ఢీ కొంది. ఈ ఘటనలో వారు గాయపడ్డారు. ఇక శ్రీకాళహస్తిలో కూడా ఆయనను బెదిరించడంతో పాటు భౌతిక దాడి చేశారు. ఇంతలో పుల్లారెడ్డి ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం అందజేశారు. అయినా వారు స్పందించ లేదు. దీంతో ఆయన పోలీసు ఉన్నతాధికారు లకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ విషయం అందరికీ తెలిసి పోవడంతో గంట సేపు తరువాత ఆయనను ఓ నేత వద్దకు తీసుకెళ్లి పంచాయతీ నిర్వహించారు. ఏ కారణంగానో బాధితుడు కూడా మిన్నకుండి పోయినట్లు సమాచారం. కాగా అధికార పార్టీ వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని పుల్లారెడ్డి చెబుతున్నారు. తనకు రక్షణ కల్పించాలని ఆయన కోరుతున్నాడు. కాగా గుండేలిగుంటలో జరిగిన ఘటనపై ఆ గ్రామ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి నుంచి రౌడీలను పంపి తమ గ్రామస్థులపై దాడి చేయించడం అధికార పార్టీ నేతలకు ఎంత వరకు న్యాయమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేయొద్దు అన్నందుకు ఇలా చేస్తున్నారని వారు వాపోయారు. వచ్చే ఎన్నికల్లో వీరికి తగు బుద్ధి చెబుతామని వారు శపథం చేశారు. ఈ పరిణామాలు ఎక్కడకు దారి తీస్తాయోనని గుండేలిగుంట వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వీరికి న్యాయం చేయాల్సి ఉంది.

క్రీడల అభివృద్ధికి సహకారం : ఎంపీటీసీ

విశాలాంధ్ర - గూడూరు : క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యపడుతుందని కొమ్మనేటూరు ఎంపీటీసీ గడ్డం సహదేవ్ అన్నారు. క్రీడల వల్ల గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే శక్తి విద్యార్థులకు వస్తుందన్నారు. అటువంటి క్రీడల్లో ప్రతి ఒక్కరు పాల్గొని ప్రతిభ కనబరచాలని చెప్పారు. ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా ఉంటాయన్నారు . గూడూరు మండలం కొమ్మనేటూరు గ్రామంలో ఈనెల ఏడవ తేదీ నుంచి కొమ్మనేటూరు యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 21 జట్లు తలపడ్డాయి. సెమీఫైనల్స్ లో కొమ్మనేటూరు, ఊటుకూరు జట్లు విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకున్నాయి. ఈ పోటీల్లో కొమ్మనేటూరు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 92 పరుగులు పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కొమ్మనేటూరు జట్టు కేవలం 52 పరుగులు మాత్రమే చేసి రన్నర్స్ స్థానంలో నిలిచింది. దీంతో ఊటుకూరు జట్టు విన్నర్స్ స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేతలకు బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రథమ నగదు బహుమతిని కొమ్మనేటూరు ఎంపిటిసి సహదేవ్, ద్వితీయ నగదు బహుమతిని వైకాపా నాయకుడు శంకర్ రెడ్డి విజేతలకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఎంపీటీసీ సహదేవ్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. యువతలో క్రీడా స్ఫూర్తి పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు కొమ్మనేటూరు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసులచే సైబర్ నేరాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : దిశా పోలీసులు ఆన్లైన్, సైబర్ క్రైమ్ మోసాల పై అవగాహన దిశా ఆప్ వలన కలిగే ప్రయోజనాలపై మహిళలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను వీజిబుల్ పోలీసింగ్ లో బాగంగా మంగళం హరిత కాలనీ లో మహిళలకూ దిశా పోలీస్ చేపట్టారు. ముఖ్యంగా ప్రతి మహిళా దిశా యాప్ డౌన్ లోడ్ చేసుకోవడం వలన ముఖ్యమైన అపద సమయంలో అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏదైనా ఘటనలు, సమాచరం ఉంటే పోలీస్ వారికి తెలపాలని విజ్ఞప్తి చేశారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రవికుమారి జ్ఞాపకార్థం పెద్దిశెట్టి స్వప్న దాతృత్వంతో ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు లాయర్ పీ. ప్రతాప్ కుమార్ చేతులమీదుగా భోజనాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా జేవీవీ అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రవికుమారి జ్ఞాపకార్థం వారి కుమార్తె పెద్దిశెట్టి స్వప్న వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరారని వారి కోరిక మేరకు భోజనాలు ఏర్పాటు చేశామని జెవివి తరపున స్వప్నకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, రామమోహన్, జగదీష్, సాయికిరణ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

పూర్వ విద్యార్థులకు ఎల్లసిరి, శ్రీకంటిల పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలను జయ ప్రదం చేయాలని, స్కూల్ అభివృద్ధికి సహకరించాలని పూర్వ విద్యార్థులకు వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, ప్రముఖ ఆడిటర్ శ్రీకంటి రామమోహన్ రావులు పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు హైస్కూల్ రోడ్డులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శతాబ్ది ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గూడూరు పట్టణంలో తమతోపాటు అనేక మందికి విద్యనందించిన చదువుల గుడి వందేళ్లు పూర్తి చేసుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులందరూ హైస్కూల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పూర్వ విద్యార్థులందరి ఆర్థిక సహకారంతో స్కూల్ లో రూ. 4లక్షలతో అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మైదానంలో వాకింగ్ ట్రాక్, సీసీ రోడ్డు నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహిౖంచనున్న శతాబ్ది ఉత్సవాలకు పూర్వ విద్యార్థులందరూ తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దేవానంద్, ఉమా శంకర్, హెచ్ఎం ఎండీ. రవూఫ్, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు సంఘటితంగా కృషి చేయాలి

గూడూరు అర్బన్ మండలాధ్యక్షుడు బాలకృష్ణమ నాయుడు

విశాలాంధ్ర - గూడూరు : తూర్పు రాయలసీమ జిల్లాల పట్టబద్ధుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తిరుపతి జిల్లా జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి గెలుపుకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు సంఘటితంగా కృషి చేయాలని గూడూరు అర్బన్ మండలాధ్యక్షుడు బాలకృష్ణమ నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం రెండో పట్టణం నరసింగరావుపేటలోని అర్బన్ మండల బిజెపి కార్యాలయంలో అర్బన్ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో జరగనున్న తూర్పు రాయలసీమ జిల్లాల పరిధిలోని గూడూరు అర్బన్ మండలంలో ఉన్న 19 శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చ పదాధికారులు, జిల్లా పదాధికారులు పట్టభద్రుల ఓటర్ల జాబితాలను శక్తి కేంద్రాలుగా విభజన చేసి ఆ శక్తి కేంద్రంలో ఉన్న పట్టభద్రులను కలిసి వారి ఇంటి నంబరు, వారి పేరు, వారి ఫోన్ నెంబరును రాసుకుని ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటర్ లను ఒకటికి మూడుసార్లు కలుసుకుని మొదట ప్రాధాన్యత ఓటును బిజెపి అభ్యర్థి సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి కి వేసే విధంగా చైతన్య పరచాలన్నారు. పట్టభద్రుల ఓటర్ లిస్ట్ ఆధారంగా మరొక వాట్సాప్ గ్రూప్ ను తయారు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థికి వేసేలా పదాధికారులు, శక్తి కేంద్రాల నిర్వాహకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి గాలి ప్రకాశనాయుడు, మాజీ మహిళా మోర్చజిల్లా అధ్యక్షురాలు బిందు రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, అర్బన్ మండల ఉపాధ్యక్షులు ఐ. సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సంజీవన్న కు రుణపడి ఉంటా: ఎస్.కె ఖాదర్ బాషా

విశాలాంధ్ర -తిరుపతి: సంజీవన్నకు రుణపడి ఉంటానని ఓజిలి మండలం కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖాదర్ బాషా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య నా మీద ఎంతో నమ్మకముతో జగనన్న సచివాలయం ఓజిలి మండల కన్వీనర్ గా ఎంపిక చేసినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. కష్టపడి విశ్వాసంతో పని చేసి పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తెస్తానన్నారు, అదేవిధంగా మండలంలోని అన్ని సచివాలయ సిబ్బందిని , సచివాలయ కన్వీనర్లను గృహ సారథులను కలుపుకొని మండలంలోని ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు అందే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విస్తృత పర్యటన

విశాలాంధ్ర - చిత్తూరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండల కేంద్రమైన బంగారుపాళ్యం లో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బంగారుపాళ్యం గ్రామ పంచాయతీ పరిధిలోని 80 లక్షల విలువైన రెండు గ్రామ సచివాలయాలను 21లక్షల 80వేలు విలువైన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరేందుకు గ్రామ సచివాలయాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు ప్రజల చెంతకే మరిన్ని సేవలను చేసేందుకు ఈ కార్యాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పాడు అనంతరం బంగారుపాళ్యంలో నిర్వహిస్తున్న దక్షిణ భారత స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను తిలకించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. బంగారుపాళ్యం వాలీబాల్ క్రీడాకారులకు పుట్టినిల్లు లాంటిది అన్నారు జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా మాట్లాడుతూ వాలీబాల్ కోర్టు చుట్టూ శాశ్వత కట్టడం గ్యాలరీలు ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించుకోగా క్రీడల శాఖ ద్వారా సంప్రదించి నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపిపి అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, బంగారుపాలెం సర్పంచ్ ఉమాదేవి, ఎం బి కృష్ణమూర్తి, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: అంగన్వాడి వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏ టి సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. ఆదివారం చిత్తూరులో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ప్రభావతి అధ్యక్షతన అంగన్వాడి వర్కర్స్ జిల్లా సమితి సమావేశం జరిగింది , ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కారానికి ఐక్య ఉద్యమానికి అంగన్వాడీ కార్మికులు నడుం బిగించాలని వేతనాలు పెంచే వరకు పోరాటం కొనసాగాలని, మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడి టీచర్లకు గుర్తించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మిన్ చార్జీలు పెంచాలని, డిమాండ్ చేశారు. ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు కార్మికుల బలే అవుతున్నారు. ఈరోజు మహిళా కార్మికుల దగ్గర వెట్టిచాకిరి చేయిస్తూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నది, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పేస్ రికగ్నిజేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలని , లేనిపక్షంలో ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి, వేతనాలు పెంచి తరువాత అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ, జిల్లా నాయకురాలు ప్రభావతి రాధమ్మ శాంతి సుజాత జ్యోతి అరుణ రమాదేవి రాధా నాయకులు పాల్గొన్నారు

నారా లోకేష్ యువగళం పాదయాత్ర కు సన్నద్ధంకండి: మనోహర్

విశాలాంధ్ర - రామకుప్పం : మండల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 న కుప్పం నుండి ప్రారంభించనున్న నేపథ్యంలో యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాససభ్యులు నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి లు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యక్రకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ ప్రాంగణంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ కుప్పం నియోజకవర్గం నుంచి ఇచ్ఛాపురం వరకు యువగళం పేరుతో 4 వందల రోజులు, 4 వేల కిలోమీటర్ల మేర తన సుదీర్ఘ పాదయాత్రను విజయవంతం చేసేందుకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో శేష పూజలు నిర్వహించి పాదయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో మాజీ తెదేపా మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి మాజీ జెడ్పీటీసీ మునస్వామి పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహులు, పత్రి నారాయణ చారి, మాజీ సర్పంచులు సీతాపతి, రామకృష్ణప్ప , రఫీ, చిన్నకృష్ణ, చలపతి , నియాజ్ అహ్మద్ (నియ్యా) వెంకటాచలం, మంజునాథ్ , ఆదిల్ పాషా వెంకట రమణ, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్సీపితోనే మైనారిటీల సంక్షేమం:మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - చిత్తూరు -రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం వైయస్సార్సీపి ద్వారానే సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బంగారు పళ్లెంలో పర్యటించిన మంత్రిని మండలానికి చెందిన మైనారిటీ నాయకులు కలసి జామియా మసీదులో సత్కరించారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు సర్దార్ మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి ద్వారానే షాది మహల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించారని అప్పటినుండి ఎన్ని ప్రభుత్వాలు మారిన ఇప్పటికీ షాదీ మహల్ నిర్మాణానికి నోచుకోలేదని చెప్పారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి చొరవతో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప నిధులతో 50 లక్షల రూపాయలు షాది మహల్ నిర్మాణం కోసం కేటాయించినట్లు తెలిపారు అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ నిధులతో నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. షాదిమహల్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ ,మండల మైనారిటీ సెల్ హెడ్డు, నాయకులు ఖాదర్ ,ముత్తు వల్లి నూర్ అహ్మద్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవు తుందని సర్పంచ్ మధు అన్నారు. పులిచెర్ల మండలం మంగళంపేటలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ ఫైనల్ పోటీల్లో గెలుపొందిన బ్లాక్ బుల్స్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ 20,116 లు, రెండవ స్థానం సాధించిన వడ్డేపల్లె జట్టుకు రూ 10,116లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ సోము, నిర్వాహకులు అబూబకర్, అశ్రుఫ్, జాఫర్, జాఫర్ హుస్సేన్ ,భూపతి, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

అణచివేతలతో ఉద్యమాలను ఆపలేరు

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్

విశాలాంధ్ర-చిత్తూరు: న్యాయమైన సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలను అణచివేతలు, నిర్బంధాలతో ఎవ్వరూ ఆపలేరని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎస్ టి యు చిత్తూరు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం ఆదివారం చిత్తూరులోని విజయం విద్యాసంస్థల సమావేశ మందిరం లో దేవరాజులరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు అధికారుల వైఖరి వల్ల విద్యారంగంలో తీవ్ర గందరగోళం నెలకొంటోందని విమర్శించారు. ప్రతి అంశంలోనూ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ నిస్పృహలలో ఉన్నారన్నారు. సి పి ఎస్ విషయంలో ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకునే వరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తాత్కాలిక పదోన్నతుల పేరుతో , సర్దుబాట్లు పేరుతో ఉపాధ్యాయులకు నష్టం కలిగించడం సరికాదన్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్లు తీవ్ర పని ఒత్తిడితో సతమతం అవుతున్నారని తెలిపారు. డిఎస్సీ నియామకాలకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నాయకులను గెలిపించాలని కోరారు. సమావేశానికి ముందు సీనియర్ నాయకులు బాలచంద్రారెడ్డి ఎస్టీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. కౌన్సిల్ కు ముందు మరణించిన వారికి సంతాపం తెలిపారు.ఎస్టీయూ చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి దేవరాజులురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కౌన్సిల్ సమావేశంలో, ఉపాధ్యాయవాణి పత్రిక సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గంటా మోహన్, పురుషోత్తం,లోకనాథ రెడ్డి, హేమచంద్రా రెడ్డి, శ్రీదేవి,జనార్దన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడే మోహన్,ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, యువశ్రీ మురళి, కృష్ణారెడ్డి, బిక్కా మురళి, రమేష్ రెడ్డి, యువరాజు,శంకర్, మునెప్ప మొదలి, ఇలియాస్ ,నరేంద్ర, చంద్ర న్ ,రమేష్, వాసు, రమణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,తదితరులతో పాటు అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

బోగస్ ఓట్లకు చిరునామా కుప్పం: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర -కార్వేటి నగరం: బోగస్ ఓట్లకు చిరునామాగా కుప్పం నియోజకవర్గం దేశంలోనే 35 వేల బోగస్ ఓట్లతో మొదటి స్థానంలో నిలిచిందని డిప్యూటీ సీఎం నారయణస్వామి అన్నారు. చంద్రబాబు నాయుడు 5 సార్లు కుప్పం నుంచి బోగస్ ఓట్లు ద్వారానే అక్రమంగా అనైతికంగా విజయం సాధించారని, నైతికంగా, ప్రజస్వామ్యం బద్దంగా నువ్వు ఏనాడు విజయం సాధించలేదన్నారు.40 సంవత్సరం రాజకీయ అనుభవం, మూడు సార్లు ముఖ్యమంత్రి, మూడవసారి ప్రతిపక్ష నాయకుడిగా ప్రగల్బాలు పలికే ఓ చంద్రబాబు బోగస్ ఓట్లుద్వార గెలిచానని రాష్ట్ర ప్రజానీకానికి ఏందుకు చెప్పలేక పోతున్నావని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసే నవరత్నాలు, సంక్షేమ పథకాలను ప్రచారం చేయలేని ఎల్లో మీడియా నేడు. ఎన్నికల సంఘం కుప్పంలో వెలుగులోకి తెచ్చిన 35 వేల బోగస్ ఓట్లు గురించి ఎందుకు ప్రచారం చేయడం లేదని, అన్యాయం ఎక్కడ జరిగిన ప్రశ్నిస్తానన్న దత్తపుత్రుడు ఎందుకు ప్రశ్నంచకుండ మౌనంగా ఉన్నారని విమర్శించారు. మీకు ఉపాధి ప్యాకేజీ కూడా అందినట్లుందని డిప్యూటీ సీఎం ఎద్దేవ చేశారు. గతంలో అధికారులని బయపెట్టి దొంగ ఓటర్లును సృష్టించిన నీచుడు చంద్రబాబునాయుడు అని. ఎన్నికల సంఘం ఇంకా లోతుగా విచారణ చేసి కుప్పంలో మిగిలిన బోగస్ ఓట్లును తొలగించాలని ఎన్నికల సంఘం కమీషనర్ కి సూచించారు. టీడీపీ పాలనలో రాష్ట్ర "సంపదను బినామీలు దోచిపెట్టి రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిన చరిత్ర హీనుడు చంద్రబాబునాయుడు అని, నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపి సువర్ణ రామరాజ్యం పరిపాలన అందిస్తున్నా జగనన్నా వైపు ప్రపంచ దేశాలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. రానున్నా ఎన్నికల యుద్ధంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పేదల పక్షాన పోరాటం చేయనున్నారని, చంద్రబాబు పేత్తందారుల అభివద్ధి కోసం అధర్మం పోరాటం చేయడానికి సిద్ధ మవుతున్నాడని అన్నారు. చంద్రబాబు,దత్తపుత్రుడు, ఎల్లో మీడియాలు కంకణం కట్టుకుని చంద్రబాబు గెలుపు కోసం జగనన్న సువర్ణ పాలనపై విషపు ప్రచారం చేస్తూరని గుర్తు చేశారు. కుల,మతాలను వీడదీసి ప్రజలను రెచ్చగోట్టి లబ్ది పొందాలని ప్రయత్నం చేసే నీచుడు, చంద్రబాబు నాయుడు అని ఉప ముఖ్యమంత్రి విమర్శించారు. ప్రపంచంలోనే జగన్మోహన్ రెడ్డి ప్రేమ, వాత్సల్యం, పెదల పక్షపాతిగా ప్రజల మన్ననలు పొందిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు .2024 లో ఎన్నికల్లో టీడీపీ కీ మద్దతు తెలిపే పార్టీలన్ని భూస్థాపితం అవ్వడం ఖాయమన్నారు. ఆయన వెంట లతబాలాజీ, మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, పద్మనాభరెడ్డి, పట్నం ప్రభకారెడ్డి, పొన్నుస్వామి, శేషాద్రి, సుందరాజ్,మురగయ్య, విశ్వనాథరెడ్డి. పురంధర్ పలువురు ఉన్నారు.

సీఎం జగన్ సారథ్యంలో సంక్షేమం తలుపు తడుతోంది : ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర-కుప్పం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం మొరసన పల్లి, పాకంపల్లి, నారసింహేపల్లి , జల్లిగాని పల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు ఎమ్మెల్సీ భరత్ వెళుతూ వారితో మమేకం అయ్యారు. వారి కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో మీ సంక్షేమం కోసం వాలంటీర్ వ్యవస్థ మీ తలుపు తడుతోంది అని అమ్మ ఒడి, విద్య దీవెన, వసతి దీవెన, పక్కా వైఎస్సార్ గృహాలు, పెన్షన్ల పంపిణీ, చేయూత లాంటి మహెూత్తర పథకాలను తీసుకొచ్చి ప్రజలు, యువతరం అభివృద్ధి కోసం పాటుపడుతున్న నిజమైన నాయకుడు, యువత గొప్ప చదువులు చదువుకొని గొప్ప స్థాయిలో ఉండాలని బంగారు బాటలు పరుస్తున్న నాయకుడు, సంక్షేమ పథకాలు ను వాలంటీర్ వ్యవస్థ ద్వారా మీ గడప వద్దకే తీసుకొచ్చి అర్హులందరికీ లబ్ధి చేకూర్చి పేదల పక్షాన నిలబడిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, వైయస్సార్సీపీ నేతలు దండపాని, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జేఆర్ కొత్తపల్లిలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డికి మహిళలు మంగళ హారతులు

విశాలాంధ్ర-పలమనేరు :గంగవరం మండలంలోని కీలపల్లి పంచాయతీలో ఉన్న జే.ఆర్.కొత్తపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రచ్చబండ కు హాజరైన మాజీ మంత్రివర్యులుఎన్.అమరనాథ్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు పట్టగా గ్రామస్తులు పూల మాలలతో సత్కరించి స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సమక్షంలో పలువురు వైకాపా నాయకులు, మాజీ వాలంటరీలు టీడీపీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మునస్వామి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కుప్పం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నేత, కుప్పం మున్సిపల్ ఒకటవ వైస్ చైర్మన్ మునస్వామి జన్మదిన సంబరాలు ఆయన అభిమానులు, మిత్రులు, అనుచరులు ఘనంగా జరుపుకున్నారు. కొత్తపేట లో ఎమ్మెల్సీ భరత్ సమక్షం లో మున్సిపల్ ఒకటవ వైస్ చైర్మన్ మునస్వామి పాల్గొని కేక్ కట్ చేసారు. జన్మదినం సందర్భంగా స్వీట్లను అందరికీ పంచిపెట్టారు. ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మునస్వామి జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు భారీ కటౌట్లు ఏర్పాటు చేసి టపాకాయలు పేల్చి ఆనందాన్ని వ్యక్తపరిచారు. మునస్వామిని గజమాలతో స త్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ విద్యాసాగర్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ , జెడ్పీటీసీ శరవణ, కౌన్సిలర్లు, వైకాపా శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయం చేరుకున్న బైరెడ్డిపల్లి బాటగంగమ్మ

విశాలాంధ్ర - చిత్తూరు: మండల కేంద్రంలోని శ్రీ బాట గంగమ్మ నవీనికరణ సందర్భంగా ఆదివారం ఉదయం వివిధ హెూమా లు కొనసా గింది. ఈ సందర్భంగా తొలుత నూతన అమ్మవారి విగ్రహం ను కురువీధిలో ఉన్న భజన మందిరం నుండి బ్యాండు మేళాలు, డప్పు వాయిద్యాలు, భక్తుల కోలాహాలు మధ్య ఊరేగింపుగా ఆలయం చేరుకున్నది. అనంతరం వేద పండితులు తిప్పచార్యులు బృందం చే హెూమాలు కొనసాగి మహా మంగళార్థిక చేపట్టారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

చంద్రబాబు ముస్లింల పట్ల కపట ప్రేమ చూపడం తగదు

వైసిపి నేత మహమ్మద్ అలీ(అలీ భాయ్)

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల పట్ల కపట ప్రేమ చూపుతున్నారని వైసీపీ నాయకుడు మహమ్మద్ అలీ (అలీ భాయ్) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లను బెదిరించి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో గెలిచారని దుయ్యబట్టారు.నంద్యాల మీటింగ్ లో ప్ల కార్డులు చూపించినందుకు ముస్లింల పైన దేశద్రోహ కేసులు పెట్టినప్పుడు మీకు ముస్లింలు గుర్తుకు రాలేదా? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క ముస్లింకి ఏ ఒక్క పదవి ఇవ్వలేదని అలాంటి సంఘటన మీకు గుర్తు రాలేదా అని అన్నారు. అధికారం కోసం ముస్లింల పైన ప్రేమ చూపడం ఎంతవరకు సమంజసం అన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి పేద ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు.పుంగనూరు నియోజకవర్గంలో ముస్లింలపై నారా చంద్రబాబు నాయుడు చూపుతున్న కపట ప్రేమ అధికారంలో ఉన్నప్పుడు చూపలేదని అన్నారు. అధికారం కోల్పోయినప్పుడు రాబోయే ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడం కోసం ముస్లింలు గుర్తొస్తూ వారిపై ఎన్నడూ లేని విధంగా కాపటి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు.2024 ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని జోస్యం చెప్పారు. సంక్షేమ పథకాలతో లబ్ధిదారులకు లక్షల్లో అకౌంట్లో డబ్బులు పడడంతో పేదలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. ముస్లింలందరూ జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని అన్నారు.

వైసిపి సచివాలయాల మండల కన్వీనర్ గా మురావత్ భాష

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం మంగళంపేటకు చెందిన మైనార్టీ నాయకులు మురవత్ భాషను పులిచెర్ల మండలం వైసిపి సచివాలయాల కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో వైసీపీ విజయానికి కృషి చేస్తానన్నారు. తమ నియామకాన్ని సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ వెంకట మిథున్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు సచివాలయాల వ్యవస్థను పటిష్టం చేస్తూ ,రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి గెలిపించే దిశగా పోరాడుతామని అన్నారు.

కీలపట్ల దేవాలయంలో కళ్యాణ మహెూత్సవం

విశాలాంధ్ర -పలమనేరు: నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలంలోని కీలపట్ల కోనేటిరాయ స్వామి వారి ఆలయంలో శ్రవణా నక్షత్రం సందర్భంగా కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి ప్రత్యేక కళ్యాణ వేదికపై కొలువు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీదేవి భూదేవి సమేత కోనేటి రాయ స్వామి వారికి మాంగల్య పూజ కంకర దారణ యజ్ఞోపవేత దారణ వంటి కత్తువులను నిర్వహించి కళ్యాణ్ మహెూత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

విశాలాంధ్ర-కార్వేటినగరం: విద్య,ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎపీపీ లత అన్నారు. ఆదివారం లక్ష్మీపురం అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన వంటగదిని సర్పంచ్ పుష్పాంజలి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విద్యాభివృద్ధితో పాటు, ఆరోగ్యానికి కూడా పెద్ద పీట వేశారని, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నాడు నేడు పథకం ద్వారా ఎన్నడూ లేని.. విధంగా లక్షలు వెచ్చించి భవనాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నారని గుర్తు చేశారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించి చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి లక్షల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా అందుతున్నాయని ప్రతి సామాజిక వర్గం లబ్ది పొందుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన వంట గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ జన్వీనర్ ధనంజయవర్మ, నాయకులు చిన్నరెడ్డి, సర్వేశ్వర్.పురంధర్ పలువురు పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి చేపడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని పుంగనూరు నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి మల్లెల సురేష్ ఒక ప్రకటనలో కోరారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆశయాలను మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలతో ముందుకు పోతున్న నారా లోకేష్ తెలుగు ప్రజల అభివృద్ధికి పాదయాత్ర బాట వేస్తుందని అన్నారు ఈ పాదయాత్రలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మంత్రి రోజాచే వైఎస్సార్ టిఎఫ్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిత్తూరు: వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ చే ముద్రించ బడిన డైరీ ని పర్యాటక శాఖ మంత్రివర్యులు ఆర్ కే రోజా ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవైఎస్సార్టి ఎఫ్ ముద్రించిన డైరీ ఆకర్షనీయంగా ఉందని అభినందించారు. విద్యాభివృద్ధి కొరకు నాడు నేడు, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా కానుక, విద్యా వసతి, విద్యా దీవెన మొదలగు అనేక పథకాలు ప్రవేశ పెట్టి లక్షల కోట్లు ఖర్చు చేసిన దేశంలో ఏకైక ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.ఉపాధ్యాయులు అంకిత భావం తో విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు వి. రెడ్డి శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి. దనంజయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. జయకాంత్ నాయకులు కార్తీక్ రెడ్డి, సి. ఆర్. జ్యోతి ప్రసాద్, జూన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలీస్ నియామక రాత పరీక్ష

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రం చిత్తూరు నగరంలో ఆదివారం జరిగిన పోలీస్ నియామక రాత పరీక్ష లు ప్రశాంతంగా ముగిసాయి. ఈ పరీక్షలకు మొత్తం12196 అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా అందులో11254 మంది అభ్యర్థులు హాజరయ్యారు.693 మంది పురుషులు249 మంది మహిళా అభ్యర్థులు గైర్హాజరయ్యారు. చిత్తూరులో మొత్తం 33 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ తో పాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.

ఎస్టియు బాబురెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు : పెద్దపంజాణి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి ఎంపీయుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డికి వీకోట మండల పరిధిలోని నక్కనపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మారెళ్ళ భాస్కర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా కౌన్సిలర్ శివ ప్రసాద్ బాబు,మండల టీచర్స్ జయన్న,విశ్రాంతి ఉపాధ్యాయులు మొగులప్ప, ఎం ఆర్ సి స్టాఫ్ రమణ, వేమన్న,సామాజిక సేవ కార్యకర్త కే చిన్న పాల్గొన్నారు.

పిపిఎస్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర -పలమనేరు: పట్టణంలోని ఎన్జీవో మిద్దె పైన పి పి ఎస్ ఆరవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా అధ్యక్ష కార్యదర్శులు అయిన సుబ్రహ్మణ్యం పిళ్ళై, నరసింహులు వీరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్, ఎన్జీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు,హాజరై వారు మాట్లాడుతూ పలమనేరు పట్టణంలో పి పి ఎస్ చేసిన సేవలు అందరిని ఆకట్టుకున్నాయని కొనియాడారు. అదేవిధంగా పి పి ఎస్ చేసిన సేవలను పలువురు వక్తలు ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడతామని తెలిపారు. అదేవిధంగా వచ్చిన అతిథులకు మెమోటోలు అందించి సెలవాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎన్జీవో సంఘం అధ్యక్షులు ఆనంద్, వాణి కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి రెడ్డి, చైతన్య కళాశాల అకాడమిక్ డైరెక్టర్ కిషోర్ కుమార్, కళామందిరం సంస్థ అధ్యక్షులు తులసి నాదం నాయుడు, సుబ్రహ్మణ్యం పిళ్ళై, నరసింహులు, పొన్ముడి, వివేకానంద కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు నాయుడు, దేవరాజులు,నారాయణ, రవీంద్రారెడ్డి, దొరస్వామి, తాతయ్య, విజయ్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్, శివ, శేఖర్, రెడ్డప్ప,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి: సిపిఐ జిల్లాకార్యదర్శి మురళి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగర కేంద్రమైన కరకంబాడి రోడ్డు అగ్రిగోల్డ్ బాధి తులని తక్షణమే ఆదుకోవాలని ఆదివారం ఉదయం 11 గంటలకు కరకంబాడి రోడ్డు ఒక ప్రైవేటు కళ్యాణమండపం వద్ద అగ్రిగోల్డ్ బాధితులు సిపిఐ నాయకత్వం కలిసి తిరుపతి పార్లమెంటు సభ్యులైన డాక్టర్ గురుమూర్తిని కలిసి మెమొరా ండం ఇవ్వడం జరిగింది అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి అగ్రిగోల్డ్ అండ్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర చేసేటప్పుడు అధికారం వచ్చిన ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యని తక్షణమే పరిష్కరిస్తామని చెప్పి మూడున్నర సంవత్సరం కాలం పూర్తవుతున్న ఇంకా అగ్రిగోల్డ్ బాధితులు అధికారుల చుట్టూ రాజకీయ నాయకులు చుట్టూ తిరుగుతున్నారే తప్ప సమస్య పరిష్కారం కాలేదని ఎంపీ గురుమూర్తి గారితో ఆవేదన వ్యక్తం చెందారు అదే కాకుండా ఇప్పటికీ అగ్రిగోల్డ్ బాధితుల కొంతమందికి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పినప్పటికీ ఇంకా ప్లాట్లు కూడా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వలేదని ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ఆ సమస్య కూడా ఇంకా తీరలేదని దీనితో అగ్రిగోల్డ్ ఏజెంట్లని బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారని వారికి సమాధానం చెప్పలేక ఆత్మహత్య చేసుకొని చనిపోతూ ఉన్నారని ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అయినటువంటి ఎమ్మెల్యేలు ఎంపీలు అగ్రిగోల్డ్ బాధితుల పట్ల శ్రద్ధ తీసుకొని అగ్రిగోల్డ్ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఇప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే మార్చి మాసంలో జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో అగ్రిగోల్డ్ బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ తిరుపతి నగర్ కార్యదర్శి జే విశ్వనాథం కే జయచంద్ర కోదండరామిరెడ్డి కే ఈశ్వరయ్య లక్ష్మీనారాయణ గంగయ్య నాగజ్యోతి సుశీల జమున పాల్గొన్నారు

పేదల నివాసాల వద్దకే కార్పొరేట్ వైద్యం
ఎంజిఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎంజిఎం హాస్పిటల్ చే గ్రామీణ ప్రాంతాల్లోని పేదల నివాసాల వద్దకే కార్పొరేట్ వైద్యం అందించనున్నట్లు ఎంజిఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి వి.యం.పల్లి లో ఆదివారం ఎంజిఎం హాస్పిటల్స్, ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 250 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వారి ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ వారు, ఎంజిఎం హాస్పిటల్స్ వారు శ్రీకాళహస్తి, చుట్టు ప్రక్క గ్రామాల ఆరోగ్య దృష్ట్యా ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా వున్నదని ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కామేష్ తెలిపారు. ఎంజిఎం హాస్పిటల్ వారు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజిఎం హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎంజిఎం హాస్పిటల్స్ వారు చేపట్టే ఈ వైద్య శిబిరానికి ప్రెస్ క్లబ్ వారి సహకారం ఉండడం చాలా సంతోషం అని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ వారి కోరిక మేరకు ఎన్ని వైద్య శిబిరాలు చేపట్టే దానికైనా మేము సిద్ధంగా ఉంటామని, అలాగే ఎంజిఎం హాస్పిటల్ నందు 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎంజిఎం హాస్పిటల్స్ డాక్టర్ వివేక్ చైతన్య (గుండెవైద్య నిపుణులు), డాక్టర్ తేజస్విని (జనరల్ మెడిసిన్), డాక్టర్ శివకిషోర్ (జనరల్ సర్జన్), డాక్టర్ ఉమామహేశ్వర్ రావు (చిన్నపిల్లల వైద్య నిపుణులు), హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

శక్తి వనరుల పరిరక్షణ అందరి బాధ్యత: ఆచార్య సుధారాణి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ : భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శక్తి వనరులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విస్తరణ విద్యా కేంద్రం అధ్యాపకులు ఆచార్య సుధారాణి పేర్కొన్నారు. ఈ మేరకు విస్తరణ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని బొమ్మగుంట నందలి పద్మావతి మహిళా అభ్యుదయం సేవా సంస్థ సభ్యులకు శక్తి వనరుల పరిరక్షణ - పొదుపు అనే అంశంపై ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సుధారాణి మాట్లాడుతూ ఉన్నత విద్యా సంస్థల విద్యార్థులు సమాజ సేవలో పాల్గొని సమస్యల సాధనలో నైపుణ్యం పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేసిందని, ఇందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సహజ వనరులు, ఇంధన ఉత్పత్తి, అవసరాలు, పొదుపు తదితర అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ విద్యా కేంద్రం అధ్యాపకులు డాక్టర్ ఓబులేసు, సుబ్రహ్మణ్యం, పద్మావతి మహిళా అభ్యుదయ సేవా సంస్థ ప్రతినిధులు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎన్‌సిఆర్‌సి రాష్ట్ర చైర్మన్ అవినాష్

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : దక్షిణ కైలాసం గా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ చైర్మన్ (ఆపరేషన్ఏ అబ్జర్వర్) అవినాష్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆలయానికి విచ్చేశారు. వీరికి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్మన్ వై కోటేశ్వర బాబు ఆలయంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లను కల్పించారు. అనంతరం ఆలయంలో రాహు కేతు పూజలు నిర్వహించుకుని స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. అనంతరం దక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించగా స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను చిత్రపటాలను ఆలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్టేట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఏపీ స్టేట్ ఫుడ్ హెల్త్ అబ్జర్వర్ హరీష్ రెడ్డి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్టేట్ అబ్జర్వర్ వెంకటేష్, బిజెపి పట్టణ యువ నేత భరత్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలి
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రామానాయుడు

విశాలాంధ్ర-తిరుపతి: ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి అప్పులోళ్ల పాలు కాకుండా చూడాలని ఎ. రామానాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు తిరుపతి రూరల్ గాంధీ నగర్ జగనన్న ఇల్లు లబ్ధిదారులు నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చాలని చేపడుతున్న జగనన్న ఇళ్లు నిర్మాణ కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నామని ఒక్కొక్క ఇంటికి 180000 వేల రూపాయలు మంజూరు చేయడం వల్ల ఆ డబ్బులు బేస్ మట్టం వరకే సరిపోతున్నాయని మిగతా నిర్మాణం చేయాలంటే ఐదు రూపాయల వడ్డీలకు తెచ్చుకొని నిర్మాణం చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటివరకు తిరుపతి అర్బన్ రూరల్ ప్రాంతాల్లో పది శాతం కూడా ఇల్లు నిర్మాణం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అందరికీ పట్టాలు మంజూరు చేసిన కొంతమందికి మాత్రమే జాగాలు చూపించారని ఇంకా కొంతమందికి జాగాలు చూపీయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఒక్కొక్క ఇల్లు నిర్మాణం కోసం 7 లక్షల రూపాయల నుండి 8 లక్షల రూపాయలు అవుతుందని కేరళలో చేపడుతున్న విధంగా ఈ రాష్ట్రంలో ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం వల్ల పేదవాడు సొంత ఇల్లు కల నెరవేర్చుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. లేకపోతే అప్పులోళ్ల పాలవుతాయని తెలపారు. సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6వ తేదీన పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఇల్లు లబ్ధిదారులతో కలెక్టర్ కార్యాలయం వద్ద అర్జీలు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున లబ్ధిదారులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించి జగనన్న కాలనీ లను అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి, బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, ప్రవీణ్ గాంధీనగర్ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వం వాటర్ ప్లాంట్లకు కరెంటు సబ్సిడీ ఇవ్వాలి
ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించండి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి నగర ప్రజలకు కలుషితం లేని స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని వాటర్ ప్లాంట్ అసోసియేషన్ వారికి తెలియజేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు గంధమనేని శివయ్య భవన్ నందు తిరుపతి వాటర్ ప్లాంట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రథమ మహాసభ బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి నగర ప్రజలకు కలుషితం లేని స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని కోరారు. అదేవిధంగా వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోజురోజుకు వాటర్ ప్లాంట్ల నిర్వహణ వ్యయం (మెయింటినెన్స్) అంతకంతకు పెరిగిపోతూ ఉందని, విద్యుత్ ఛార్జీలు, వాటర్ క్యాన్లు ట్రాన్స్ పోర్ట్ కు వినియోగించే వాహనాల డీజిల్ ధరలు, నీటిని శుభ్రపరచడానికి వాడే ఫిల్టర్స్, అదేవిధంగా పనిచేస్తున్న వారికి వేతనాలు ఇలా అన్నీ ఏడాదికి ఏడాది పెరుగుతూనే ఉన్నాయని వారూ ఆవేదన వ్యక్తం చేశారని తెలియజేశారు. పై సమస్యలన్నిటిని కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం కొరకు ఏఐటీయూసీ ఎర్రజండ మీ అందరికి అండగా ఉంటుందని అన్నారు.తిరుపతి వాటర్ ప్లాంట్ ఓనర్స్ అసోసియేషన్ కన్వీనర్ బాలాజీ మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు, పెంచుకుంటూ పోతున్న పెట్రోల్ డీజిల్ ధరలు, ప్లాంట్ల మెయింటెనెన్స్ వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని జనవరి ఒకటో తారీకు నుండి వాటర్ క్యాన్ రూ 15 పెంచడం జరిగిందని నగర ప్రజలందరూ ప్లాంట్ల యజమానుల పరిస్థితులన్నీ అర్థం చేసుకొని సహకరించగలరని కోరారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శివకుమార్, అసోసియేషన్ నాయకులు, రాజు ,యం మోహన్ బాబు, చందు రఘు, రమాంజనేయులు, రాయల్ ఆక్వా రఘు, కిషోర్, ఉదయ్ కుమార్, శోభన్ బాబు, భాస్కర్ రెడ్డి, దుబాయ్ రఘు, త్రిబుల్ ఆర్ రమణ, హెచ్. శారద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ రాత పరీక్షలు

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : ఏపీఎస్ఎల్పిఆర్బి ఉద్యోగుల ప్రాథమిక రాష్ట్ర పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాపీయింగ్, తదితర అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా గట్టి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మూడు ప్రధాన కేంద్రాలలో 57 వ్రాత పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు 31,252 అభ్యర్థులకు గాను 28,848 మంది హాజరు, 2,404 మంది గైర్హాజరయ్యారు, 92.3 శాతం మంది పరిక్షలకు వచ్చారు. ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్, ప్రకాశం భవన్, చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కాలేజ్, మంగళం ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్, అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజ్ లను జిల్లా ఎస్పి గారు తనిఖీ చేసి భద్రతా పరమైన అంశాలపై ఆరా తీశారు. పోలీస్ కానిస్టేబుల్ వ్రాత పరీక్షలు మొత్తం 57 కేంద్రాలు తిరుపతిలో 37 గూడూరులో 7 పుత్తూరులో 13 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుంది పరీక్షల నిమిత్తము దాదాపు 700 మంది పోలీస్ సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అన్ని సెంటర్లలో ఎస్సై స్థాయి అధికారిని మరియు అభ్యర్థులు ఎక్కువ ఉన్న కేంద్రాలలో సిఐ స్థాయి అధికారిని నియమించడంతో పాటు రెండు మూడు కేంద్రాలకు డీఎస్పీ స్థాయి అధికారిని నియమించి మూడు ప్రాంతాలలో అడిషనల్ ఎస్పి స్థాయి అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎక్కడ కూడా ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చూస్తున్నాము ముఖ్యంగా అభ్యర్థులకు వారి తల్లిదండ్రులను మభ్య పెట్టే ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారులను మధ్యవర్తులను నమ్మవద్దు పారదర్శకంగా ఫిజికల్ వ్రాత పరీక్షను నిర్వహించడం జరుగుతుంది ఎవరైనా కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామని ఇదివరకే ఎవరైనా డబ్బులు తీసుకుని ఉంటే సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అట్టి వారి పైన చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

ప్రశాంతంగా పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలు:ఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఏడు పరీక్షా కేంద్రాల్లో పోలీసు కానిస్టేబుల్ పరీక్షలు ప్రశాంత వాతావలణంలో నిర్వహించారు. 4262 మంది పరీక్షల్లో పాల్గొన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్ పరీక్షా కేంద్రాన్ని తిరుపతి అడిషనల్ ఎస్పీ రాజేందర్ పరిశీలించారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పోలీస్ ప్రిలిమినరి పరీక్షలలో భాగంగా గూడూరు పట్టణంలో ఏడు కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. డివిజన్ వ్యాప్తంగా 4542 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 275 మంది గైర్హాహరయ్యారన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో పోలీసులు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారన్నారు. పరీక్ష రాసేవారికి సమాచారం అందించారన్నారు. పరీక్ష ముగిసిన అనంతరం ఎక్కడా తొక్కిసలాట లేకుండా అడిషనల్ ఎస్పీ స్వయంగా బందోబస్తు పర్యవేక్షించారు. అడిషనల్ ఎస్పీ రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ ఏడు పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని 93 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని పరీక్షా కేంద్రాల వద్ద 108 వాహనాన్ని ముందు జాగ్రత్తగా అందుబాటులో ఉంచామన్నారు. పాత బస్టాండ్, రైల్వే స్టేషన్ నుండి పరీక్ష రాసే వారి కొరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని తెలిపారు. అడిషనల్ ఎస్పీతో పాటు గూడూరు డిఎస్పీ సూర్య నారాయణ రెడ్డి సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వాయులింగేశ్వరుని సేవలో
హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ నరేంద్ర, ఆలయ ఏఈవో సతీష్ మాలిక్, ఆలయ తనిఖీదారు హరిబాబుయాదవ్, సుదర్శన్, కిషోర్ రెడ్డి, ఏపీఆర్ వో శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఏఐఎస్టీప
టెన్నిస్ పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో ఈ నెల 23వ తేదీ సోమవారం నుంచి ఆలిండియా నేషనల్ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. పట్టణంలోని దక్షిణ కైలాస్ నగర్ లో ఉన్న విక్రమ్ టెన్నిస్ అకాడమీ క్రీడా ప్రాంగణం ఈ పోటీలకు వేదిక కానుంది. ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు అన్ సీడెడ్ టెన్నిస్ ప్లేయర్ల మధ్య పోటీలు నిర్వహించనుండగా, 25వ తేదీ నుండి సీడెడ్ ప్లేయర్ల మధ్య మెయిన్ డ్రా ఉంటుందనీ, 29న పోటీలు ముగుస్తాయని విక్రమ్ టెన్నిస్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు. శ్రీకాళహస్తిలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఆలిండియా నేషనల్ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ మెయిన్ డ్రా పోటీలను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రారంభిస్తారనీ, విజేతకు రూ.4 లక్షల ప్రైజ్ మనీ ఉంటుందని చంద్రశేఖర్ తెలిపారు. పట్టణ ప్రజలు, క్రీడాభిమానులు టెన్నిస్ పోటీలను తిలకించేందుకు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నిత్యాన్నదాన పథకమునకు విరాళంగా హైదరాబద్ వాస్తవ్యులు కేదార్‌నాథ్ చింతపల్లి మీనాక్షి, కుటుంబ సభ్యులు కలిసి రూ.25,100లను విరాళంగా అందించారు. ఆదివారం దాతలు ఈ మొత్తాన్ని శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అందజేశారు. దాతలకు ఆలయ చైర్మన్ ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విరాళం కౌంటర్ అధికారులు, దేవస్థానం ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : చిత్తూరు జిల్లా మరియు తిరుపతి జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ శివ జ్యోతి నగర్ లోని జోష్ ప్రాపర్టీస్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. గతంలో జిమ్నాస్టిక్ క్రీడాకారులు రాష్ట్రంలోనే కాక జాతీయ స్థాయిలో వివిధ పథకాలను సాధించడం జరిగింది. తిరిగి ఆ స్థాయిలో పథకాలు సాధించేందుకు ప్రణాళికని రచించడం అదేవిధంగా కోచ్‌ని నియమించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. తదనంతరం తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో క్రీడా శాఖా మంత్రి రోజాకి జిమ్నాస్టిక్స్ ఎన్ఐఎస్ కోచ్ ని నియమించాలని, ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని అసోసియేషన్ సభ్యులు కోరి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్. ఎలమంచిలి ప్రవీణ్ అధ్యక్షులు వైఎస్ బాబు ప్రధాన కార్యదర్శి ఎస్ వి శివప్రసాద్ కోశాధికారి జయ శేఖర్ ఈశ్వర ప్రకాష్ సి. శ్రీ రాములు, వీజీ అరుణ్ ఆహ్వానితులు ఒలింపికా స అసోసియేషన్ సెక్రటరీ శ్రీధర్ సీఈఓ మురళి, తదితరులు పాల్గొన్నారు

కిరణ్ శంకర్ భట్ కు డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం పరిశోధక విద్యార్థి కిరణ్ శంకర్ భట్ కు డాక్టరేట్ ప్రదానం చేసిందని పరీక్షల విభాగం కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈయన సాహిత్య విభాగం అధ్యాపకులు ఆచార్య చక్రవర్తి రంగనాథవర్యుల మార్గదర్శకత్వంలో "ఆచార్యులు హెచ్. వి. నాగరాజవర్యుల చేత రచింపబడిన శతకకావ్యాల సాహిత్యక దృష్టిలో విమర్శనాత్మక అధ్యయనం" అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినందుకు డాక్టరేట్‌ను ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈయన పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించారు. కిరణ్ శంకర్ భట్ కు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆదివారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఆర్థికసాయం అందజేశారు. శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెం హరిజనవాడకు చెందిన చెంగమ్మ, తొట్టంబేడు మండలం రామచంద్రపురంకు చెందిన అమ్ములు, శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారంకు చెందిన సుబ్రమణ్యం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున రూ.30వేలు అందజేశారు. అలాగే మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఇక శ్రీకాళహస్తి పట్టణం ప్రాజెక్టువీధి, కొండమిట్టలో శివైక్యం చెందిన వారికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తిరుపతికి తరలిన సచివాలయ ఉద్యోగులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ నుండి ఏపీ విలేజ్ వార్డు సెక్రటేరియట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు తిరుపతిలో జరుగుతున్న అసోసియేషన్ ఆత్మీయ సమావేశానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మేరీగ రమేష్ మాట్లాడుతూ ఆత్మీయ సమావేశంలో జిల్లా నూతన కమిటి ఎన్నిక, సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. సచివాలయ ఉద్యోగులకు ఎప్పుడు ఏ ఇబ్బంది కలిగిన అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వేమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచార యత్నం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలోని ఓ గ్రామంలో తొమ్మిదేళ్ల బాలికపై ఆదివారం పగలు అత్యాచారయత్నం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. బాలిక తన స్నేహితులతో కలసి ఆడుకుంటుండగా 18ఏళ్ల యువకుడు మాయమాటలు చెప్పి వారి ఇంటిలోకి తీసుకెళ్లాడు. ఆ తరువాత ఆ బాలికను వివస్త్రను చేసి అత్యాచారం చేయడానికి ప్రయత్నిస్తుండగా ఆ బాలిక స్నేహితురాలు వచ్చి గట్టిగా తలుపు తట్టింది. దీంతో ఆ యువకుడు బాలికను వదిలేశాడు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.